## సీరియల్:

పెద్దకథ...

# వారసులెవరు?

### శ్రీ ఘట్టి కృష్ణమూర్తి

[ఈకథ, ఇందలివ్యక్తులు, జరిగినప్రదేశం -అన్నీ కల్పితాలు ]

ఆ వూళ్లో, చెరువుగట్టున, మఱ్ఱిచెట్టు కింద కూచుని మాట్లాడుకునే గ్రామస్థులందరికీ ముఖ్యంగా మహదేవయ్యగారి విషయమే చర్చనీయాంశమైంది

కాదుమరి? - ఆవూళ్లోకల్లా ఆయన పెద్ద మోతుబరు, పంచాయితీబోర్డు ప్రెసిడెంటు, జిల్లాబోర్డు మెంబరు - కూడాను

అప్పట్లో - అంటే 1947 ఆగస్టుకు పూర్వం - ఆయనకు 'రావుబహదూర్' బిరుదుకూడా వుండేది, కలెక్టర్ స్వయంగా సీటుయిస్తూ వుండేవాడు రానురాను ఇటీవ ఆయన్ను దేశభక్తి పైకొన్న కారణంగా పెద్దత్యాగం చెయ్యాలని గాంధీమహాత్ముడే స్వయంగావచ్చి ఉపదేశించినట్టు వోనాడు రాత్రి కలగన్నాడు తెల్లవారి లేచీ లేవడంతోనే తనబిరుదు తను పరిత్యజించినట్టు హుటాహుటి ప్రకటించుకున్నారు

ఆదినుంచీ, ఆయన సంపాదించుకున్న పలుకుబడి వీసమంతయినా తగ్గకపోగా యీ స్వతంత్రభారతంలో దినదినాభివృద్ధిచెందుతూ, ఆయనకు, ఆగ్రామస్థులకు కూడా శతవిధాల సహాయపడుతోంది

ఇప్పుడు ఆయన తల్చుకుంటే, ఒక యం ఎల్ ఏ ఏమిటి తెలివితక్కువ— ఒక మంత్రిగారి కంటేయెక్కువ నిరవాకమే చెయ్యగలడు

అదీకాక ఆవూరి అనువాయితీని బట్టి ఆయనకు సహజంగా సంక్రమించిన బిరుదం మరోకటుంది "షావుకారు"

అసలాయన తండ్రులనాటినుంచీ వారిది షావుకారు వంశమే

ఆ వూళ్ళో పాతిక ముప్ఫై యకరాలు పైబడ్డ ప్రతి ఆసామికీ అదొక పౌరుషనామధేయం, పైపెచ్చు ఆపేరు పెట్టుకున్న ప్రతి వ్యక్తీ తమ కది భగవద్దత్తమైన వరప్రసాదంగా భావిస్తూ వుండడంకూడా కద్దు

పంచాయితీ ఆఫీసు, కో - ఆపరేటివ్ బ్యాంకు మొదలైన నలుగురూ కూడుకునే ప్రదేశాల్లో వాళ్ళ డాబూదర్పం చూసినా వాళ్లు మాట్లాడే వైఖరి గ్రహించినా వీరు ఆవర్గానికి చెందినవారే నని ఇట్టే పసిగట్టేయవచ్చు

ఇలా కృతకంగా పేరులు ధరించినవారు ఊళ్ళో కొందరున్నా పుటకతోనే షావుకారు వంశీయులైనవారు పదిమందికి తక్కువే వాళ్లలో వొకడు మహదేవయ్యగారంటే

ఈ వర్గానికి చెందిన ఆజన్మషావుకార్లందరూ కలిసి వొక సంఘం వారిలోనే ఏటా వొకళ్ళవంతున ఆ సంఘానికి అధ్యక్షత వహిస్తూవుంటారు

ఈ సంఘం నిర్వర్తించే కార్యక్రమం ఏమిటంటే! తమ వంశగౌరవాన్ని యథాతథంగా కాపాడుకోవడం మొదటిది ఆ వూళ్లో పాతిక ముప్ఫై యకరాలు భూమి యెవరికి మించుతున్నదో వారి విన్నపాలు ఆలకించి, తగురీతిని సమావేశపరచి, పంచాయితీఆఫీసుముందర, నలుగురి సముఖంలో "షావుకారు" అనే పౌరుషనామధేయప్రదానం చెయ్యడం

ఇది సాధారణంగా కొత్తపంటలు చేతికి వచ్చేరోజుల్లో జరుగుతుంది ఆ సంబరంలో ఆతడు నలుగురికీ యింత మృష్టాన్నం తినిపిస్తాడు

ఆనాటినించీ ఆ సంఘంలో అతడు కూడా సభ్యుడు అవుతాడు, అప్పణ్ణించే ఆగ్రామంలో సాధారణపౌరునికి లేని కొన్ని విశిష్టమైన అధికారాలు, హక్కులు అతడికి కూడా సంక్రమిస్తయ్

మరో విశేషంకూడా యేమిటంటే యీ ఆజన్మషావుకార్లలోనే వొకొక్కరికి వెనుక కొందరు అనుయాయులుకూడా వుంటూంటారు వారికి ఆ షావుకారు పేరుతోనే వాళ్ళముఠాగా వ్యవహరిస్తూ వుండడంకూడా కద్దు మచ్చుకి-వీరిలో ఒకాయన మునసబుగారు అనుకోండి! తదనుయాయుల్ని "మునసబుగారి ముఠా" అని పిలుస్తారన్నమాట! వాళ్ల తరవాత ద్వితీయస్థానాన్ని ఆక్రమించుకునేది వీళ్లే

ఈవర్గంవాళ్లకూ నాలుగైదెకరాలు ఉండీ, ఉండని సామాన్య ప్రజలకు, తూర్పు పడమరల కున్నంత భేదం వుంది దానికి తగినట్లుగానే ఆ వూరికి ఒకరు తూర్పుదిక్కునా, మరొకరు పడమటిదిక్కునా నివసిస్తూవుంటారు

ఈరెండుదిక్కులకూ నడుమ వున్న ఒక పెద్దచెరువు, సహజంగానే భౌగోళికంగా వారిని వేరుపరుస్తూవుంటుంది అయినా దానిమీద తూర్పువాళ్ల కేట్టి అధికారమూ లేదు చేపలు పాట పాడాలన్నా, పట్టించిపంచుకోవాలన్నా, ఇలాటి సర్వహక్కులూ పడమటి వంశాలవారకే తరతరాలుగా సంక్రమిస్తూ వస్తున్నయ్

చెరువుకి ఒకవైపున మఱ్ఱిచెట్టుకింద, మేడల అంతస్తులకు సిమ్మెంటు చెయడాన్ని గురించి సమాలోచిస్తూవుంటే, మరొకవేపున గంగరావిచెట్టు కిందున్నవారు ఇళ్లు కట్టుకోడానికి తాటాకు కొనలేక, వందకు ఆరేడురూపాయలవరకూ పెంచిన షావుకార్ల స్వార్థాన్ని తల్చుకుని పళ్లు కొరుకుతూవుంటారు (అక్కడవున్న తాడిచెట్లలో నూటికి తొంభైవంతులు షావుకార్ల భూముల్లోనే వుండం మరో విచారకరమైన సంగతి!

వీళ్ల ధనబలానికి వాళ్లు భయపడతారు, వారి సంఖ్యాబలానికి వీరు జంకుతారు

మొత్తంమీద భూచంద్రమండలాలు పరస్పరాకర్షణలవలన ఒకదాని కొకటి ఢీకొనకుండా విశ్వాంతరాళంలో నిలిచివున్నట్టు ఆవూళ్లో తూర్పు పడమరలు కూడా కాలంతోపాటు మనగలుగుతున్నయ్!

వూరిగుడిసెల్లో పుట్టి, పెట్టిపుట్టిన షావుకార్ల మేడలవెనుక అస్తమిస్తూ వుంటాడు సూర్యుడు -

సాంఘికమైన కట్టుబాట్లుకూడా అక్కడ విచిత్రంగానే వుంటయ్ ఆ వూళ్ళోనే ఇచ్చి పుచ్చుకోవడాలంటూ సంభవిస్తే ఏ దిక్కు పిల్లని ఆ దిక్కునే ఇచ్చుకోవాలి లేదా అసలే మానుకుని పొరుగూరి సంబంధానికి పోవాలి ఒకవేళ పడమటి పిల్ల తూర్పు యువకుని ప్రేమిస్తే అది వాళ్ళ వంశానికే మాయని మచ్చ అన్నమాట -

ఇంక వ్యక్తిగతంగా మహదేవయ్యగార్ని గురించి చెప్పకోవాలంటే మహాభారతమంతవుతుంది

ఆ సంగతి మనతోబాటు ఆయనా

గ్రహించారు అందుకనే ముందుతరాల వారు తరించడంకోసం - ఆదర్శంగా జీవితం నెరపడంకోసం, ఒక్క మాటలో చెప్పాలంటే, వొక సంగ్రహార్థం - స్వీయ వంశ చరిత్రనంతా తన వంశీయుడైన వొక కవిపుంగవుని చేత, అతగాడికి అయిదెకరాలు యీనాంగా యిచ్చి, సమగ్రసుందరంగా పద్యకావ్యం వొకటి వ్రాయించారు! అదే "మహదేవ వంశావళి" అనే పేరుతో పాఠకలోకం యెదట ప్రత్యక్షమయేదే కాని, పెద్ద అవాంతరం వొచ్చిపడింది కదా!

లోకంలో కాస్త తలెత్తుకు తిరగ నేర్చిన వ్యక్తినిగుఱించి, చాటునో - మాటునో, మంచో, చెడో చెప్పకోక మానరు

అలాంటప్పుడు మహదేవయ్యగారి వంటి మహోదాత్తచరిత్రుణ్ణిగూర్చి ఆ గ్రామంలోనే ఆయన సమక్షంలోనే - జీవించే ప్రజలు ఆగుబ్బగా చెప్పకుంటున్నారన్నా ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు

పుస్తకాల కెక్కడానికి అనర్హములైన, మహదేవయ్యగార్ని గుఱించిన - కొన్ని సంగతులు తూర్పుదిక్కున పూరిగుడిసెల్లో నించి గాలిలోకి ఎగిరిపోతూ వుంటయ్

"పాపం! ఆయన కింత ఐశ్వర్యంవున్నా నిరాడంబరంగా జీవితం నెరపేవాడేనట!

పొదుపుగా వాడుకోవడంలో ఆయనది అందెవేసిన చెయ్యి ఈమధ్య వొక నాయకుడు ఇక్కడకు వచ్చినపుడు మహదేవయ్యగార్ని గురించిన సంస్తవోపన్యాసంలో యీ విషయాన్ని గురించి ప్రముఖంగా వాక్రుచ్చారు

ఈ కరువురోజుల్లో ఆయన్ను ఆదర్శంగా తీసుకుని అందరూ పొదుపు అలవాటు చేసుకోవాలని మహా ఘనంగా ఉద్ఘాటించారు, మధ్య మరో చెణుకు కూడా విసిరారు

పొదుపుగా వాడుకోండని నెహ్రూ మొదలైన నాయకులు మాట్లాడుతుంటే మనం చెవులు నిక్కించుకుని రేడియోల దగ్గిర వింటాము కాని వారెలా జీవితం నెరపుతున్నారో తెలీదు కదా!

మహదేవయ్యగారి వంటి మహాపురుషుడు ప్రత్యక్షదైవంగా మనకు ఆచరించి చూపుతున్నపుడు ఆయన్ను అనుకరించడమే ఉచితజ్ఞత, సమయజ్ఞతా అనిపించుకుంటుంది" అని

ఆయన జీవకారుణ్య దృష్టితో చేసే యెన్నదగిన ఘనకార్యాలు కొన్ని వున్నయ్—

పచ్చిబాలెంతకు పథ్యానికి పాతబియ్యం దొరక్క అఘోరిస్తున్న అభాగ్యులకు మూడు సంవత్సరాలనాడు పాతరపడిన బియ్యమైనా సప్లయి చేయగలడు ధరలు నిర్ణయించే విషయంలోను కొలపాత్రలు ఉపయోగించే విషయంలోను, సర్వ నిర్ణయాలు చేసే హక్కు ఆయనది ఆయన అర్ధాంగి మహాలక్ష్మమ్మగారిది మాత్రమే—

సాధారణంగా ప్రస్తుతంవున్న ధరకంటే మూడు రెట్లు యెక్కువ ఎలాగూ వుంటుంది దానికి వొక షరా లేకపోలేదు "సమయాన్ని బట్టి రేట్లు హెచ్చింపబడును"-

ఇటువంటి లోకసంగ్రహణకార్యాలు కుంటుబడిపోతయ్యనే, వోపట్టాన ధాన్యం చెయివొదలడు

బస్తా 35 రూపాయలైనా కార్తీకమాసం కరువురోజుల్లో ఆయనవద్ద పుష్కలంగా లభ్యమవుతున్నయ్యంటే అదంతా ఆయనకు లోకం యడలగల అవ్యాజప్రేమకు తార్కాణమే!

ఇలాటి, ఆయనగారి ఉచిత సహాయజ్ఞతను గుర్తించే కాబోలు ప్రొక్యూరుమెంటు వారు ఎన్నడూ ఆయన్ను నిర్బంధించరు, అసలు పెదవి కదిపి అడగరు కూడాను! ఇస్తే, ఇచ్చినంతే ప్రాప్తం మహాదేవా, అని ఊరుకుంటారు

జీవకారుణ్య దృక్పథంతో యేదో తోచినరీతిగా సప్లయి చేస్తూవుంటే కొనుక్కుతినలేక చాటుమాటున ఏమనుకుంటున్నా ఆయన ఖాతరు చెయ్యరు కుక్కలు మొరుగుతుంటే యేనుగులకేం లెక్క, జమా?

కావలసినంత పాడి-ఇంట్లో పెద్ద సిబ్బందికూడా యెవరూ లేరు మహదేవయ్యగారికి ఒక కొడుకు, కూతురు మాత్రమే అందుకని పాలు పెరుగు వెన్న-మొదలైనవి సప్లయి చెయ్యడంలో, వూర్లో కల్లా వీరిదే అగ్రతాంబూలం

అసలు-ఆవూళ్లో రైతులందరూ పాలు, పెరుగు మొదలైనవి సప్లయి చేస్తారు సమీపంలో వున్న పట్టణానికి లారీలమీద రవానా జరుగుతూవుంటుంది అదెంత భారీ యెత్తున జరుగుతుందంటే, ఆవేళ్లకు హాజరు కాకపోతే ఊర్లో వారికైనా ఉగ్గిగిన్నెడు పాలు దొరకడం దుర్లభం!-

అయినా మహదేవయ్యగారి పద్ధతే వేరు అందరితోపాటు అణాకీ బేడకీ అమ్ముతూ వుంటే అంత షావుకారికీ తలకొట్టేసినట్టవుతుంది గానీ అందుకని ఎప్పుడూ వొక చెయ్యిపైనే వుంటాడు అంటే మరేం లేదు అన్నిచోట్లా అర్ధరూపాయి అమ్మే పాలు మహదేవయ్యగారి గోష్ఠంలో పదణాలు పలుకుతుందన్నమాట! అలాగే పెరుక్కూడాను

మరో విశేషమేమిటంటే, వాళ్ల యింట్లో కొన్న వెన్నబరువులో పాదరసంలా తూగుతుందంటే నమ్మండి! గోడ అవతలకు వెళ్లి ఎంతమంది యెన్ని సణుక్కుంటే మటుకు ఆయనకేం మచ్చా? పైగా చంద్రునికి వొకళంకం వుండడమే అందం అని సమాధానం చెప్పకుంటారు

పాడిపంటల విషయంలో అమ్మకం వగైరా అన్ని వ్యవహారాలూ చూచేందుకు, ఎనిమిది రూపాయలన్నరకు వో గుమాస్తా కూడా వున్నాడు ఈ కరువురోజుల్లో అతడికింత జీతం యివ్వడం ఘనమైన విషయమేనంటారు మహదేవయ్యగారు పైగా పొదుపు అలవాటు చేసుకుంటే యెంతలోనయినా జీవితం వెళ్లబుచ్చుకోవడం సుఖమేనంటాడు—"


ఇలాటివే కొన్ని గాలికబుర్లు వినవస్తూ వుంటాయి తూర్పువేపునించి వాళ్ళంతా ఖరీదుపెట్టి కొనుక్కోలేని అలగాజనం కనక అమాట లనుకుంటారు! మహదేవయ్యగారి మంచితనాన్ని, వదాన్యతను, కవులే కీర్తిస్తుంటే!—

## 2

ఇప్పుడు మఱ్ఱిచెట్టుకింద కూచుని మాట్లాడుకునేవారిలో తూర్పు పడమరలవారు


# రాజాబ్రాండ్ బంగారు కవరింగ్ ఆభరణములు

కలరు 10॥ సం॥ గ్యారంటీ




రౌండు బాదం, కాపీ చంద్రహారములు 24 యించి పేట 1-కి రు 11/ సాదా నల్లపూసల చైను 18 యించి 1-కి రు 5/ ప్లవర్ నల్లపూసల చైను 18" యించి 1 కి రు 7/8/ ఆర్డరుతో 800 డిజైనులుగల క్యాటలాగుపంపబడును ప్యాకింగు పోస్టేజి రు 1-0-0 అదనము

రాజాగోల్డు కవరింగ్ కంపెనీ,(రిజిష్టర్డు)
రాజాబిల్డింగ్సు, మచిలీపట్నం

చెరిసగం వున్నారు, విషయం రెండు దిక్కులవారికీ సంబంధించినదే కనక

ఇంతలోనే యెక్కణ్ణించో వడిసెల్లో రాయిలా వూడి పడ్డాడు వెంకయ్య

వెంకయ్య అంటే గడచిన మాఘమాసంలోనే షావుకారు పట్ట ప్రదానోత్సవం చేయించుకున్న వ్యక్తి అందువల్ల ఆయన పేరుకు ముందు "షావుకారు" పదంకూడా ఉంచాలి !-

చదువు సంధ్యలు సున్నా అయినా నోరుగలవాడు, కర్రపెత్తనంచేతనే యింతవరకూ కొట్టుకొస్తున్న గడసరి ప్రత్యేకించి మహాదేవయ్యగారి మురాలో ముఖ్యుడు, ఆయనకు కుడిభుజంలాటివాడన్నా అతిశయోక్తి కాదు—

వెంకయ్య రాకతో అక్కడున్నవాళ్లలో, వో విధమైన కలకలం బయల్దేరింది అల్లంత దూరానే ఆయన్ను చూసి వీరాసామి సూరయ్య చెవులో వూదాడు "నల్లతేలొస్తోంది రోయ్" అని

ఆమాట విన్నట్టున్నాడు వెంటనే అందుకున్నాడు రామకిష్టమ్మ "ఏడిచార్లేరా యెదవల్లారా! ఊసుబోక మాటాడుకో వచ్చిరోళ్లు ఎంతలో వుండాలో అంతలోనే వుండాలి మఱ్ఱిచెట్టుకింద కూచుని షావుకారులాగా మాట్టాడుతున్నావే!" అంటూ నడుముకీ మోకాళ్లకీ బిగించిన ఉత్తరయ్యాం వొదులుచేస్తూ అటుపక్కకు తిరిగి నోట్లో చుట్టతీసి తుపుక్కున ఉమ్మేశాడు

రాంకిష్టమ్మ షావుకారు కాదుగానీ, మహాదేవయ్యగారి మురాలో వాడుమాత్రం అవును అతడికి అంతకుముందునించే వీరాసామి అంటే కడుపులో రగుల్తోంది, యీ అవకాశం చూసుకుని మరింత రెచ్చిపోతున్నాడు—"అర్ధణాకరీదు చెయ్యని ఎదవలు కూడా యెక్కిరించే వోళ్లే! ఎహె!" అని సకిలిస్తూ, పొగాకు పాయి తీసుకుంటూ పక్కనే నుంచున్న వెంకయ్య వంక చూశాడు

"అడ్డమైనోళ్లకీ అలుసిస్తే యేమాతుంది మరి?" అన్నాడు వెంకయ్యను దెప్పిపొడుస్తున్నట్టుగా

ఈమాటకు వెనకటి చరిత్ర ఏవిటో వెంకయ్యకు అర్థంకాక ఇలా అన్నాడు చుట్టకొరికి వుమ్మేస్తూ "ఏంమావాఁ ఏవిటో లంక పొగాకంత సూటుగా విసిరేస్తున్నావ్ మాటలు!" అని చుట్ట ముట్టించి తనూ రాంకిష్టమ్మ పక్కగా వొచ్చి కూచున్నాడు

ఏదో చెవులో వూదాడు రాంకిష్టమ్మ "ఏడిశారు వెదవలు" అని గొణుక్కుంటూ అందరివంకా గుడ్లురిమి చూశాడు వెంకయ్య

అక్కడితో అందరిలోనూ గుసగుసలు ప్రారంభమయినయ్

సూరయ్య ఉన్నవాడుండక సర్దిచెబుదామనే ధోరణిలోనే ఇల్లా అన్నాడు "ఏదో మా వీరాసావేఁ నోరుజారి అన్నాడనుకుందాం, రాంకిష్టమ్మగారు పెద్దోడుగందా, సర్దిచెప్పాల్సిందిపోయి, ఎక్కడెక్కడివీ తవ్వుకొచ్చి వాణ్ణి మరింత ఉసిగొలపడం యెందుకంట, జరిగిందేదో జరిగింది అదెవరూ కాదనలేరు వోచెంప లోకం కోడై కూస్తూంటే మనం వూరుకుంటేమటుకు దాగుతుందా? అంటే రాంకిష్టమ్మగారు వొట్టి కోపదారిమణిసిగానీ " అని

"ఏడిశావ్ నోరుముయ్యరా! అలగాజాతివెధవలంతా పోగై కారుకూతలు కుయ్యడానికి బుద్ధి ఉండక్కర్లా?" అన్నాడు వెంకయ్య, అగ్గిరాముడై మండిపోతూ

"ఎంకయ్య బాబోయ్! అంత సులకనేసి మాట్టాడితే కుర్రోళ్లూరుకోనేట్టు లేరు" అన్నాడు గోపయ్య ఆ చివర్నించి మెల్లిగా, అంతవరకూ ముడుచుక్కూచున్న కాలు జాపుకుంటూ

"ఆఁ ఈ యెదవలంతా ఊరుకోక ఊరెట్టుకుంటారు?" అన్నాడు షావుకారు రామనాథం, చుట్ట నోట్లో పెట్టి అగ్గిపెట్టె కోసం వెంకయ్యవేపు చెయిజాస్తూ

"మళ్లీ అట్టాగే అంటున్నారు, ఇది రగులుద్దిసుమా" అన్నాడు వీరయ్య, హెచ్చరించే ధోరణిలో

"ఈ వెధవ బెదిరింపులూ మీరూ అఘోరించారుగానీ, నోర్లు మూసుకుని ఇళ్లకేడవండి! అనవసరమైన విషయాల్లో వేలెట్టి చెప్పుదెబ్బలు తినక" అన్నాడు షావుకారు నారాయణప్ప, చన్నీళ్లుపోసే ధోరణిలో. కాని అది ఆజ్యమై మరింత రగుల్కొంది దాంతో అక్కడున్నవాళ్లందరూ రెండు కక్షలుగా చీలిపోయినారు

ఏ వర్గంవారు వాళ్లని బలపర్చడం పారిపాటేగా! ప్రపంచ రాజకీయసంస్థ దగ్గర్నుంచీ పంచాయితీవరకూ, నేడు అనుసరింపబడే నవీనరాజనీతిసూత్రమ్మే అదాయె

షావుకార్లవర్గానికి వెంకయ్య నాయకుడు మిగతా - వాళ్లచేత అలగాజనం అని పిలవబడేవాళ్లందరికీ - వీరాసామి నాయకుడు ఉండేవుండి యిరువాగుల మధ్యా వొకదుమారం చెలరేగింది "దేనికైనా మీ సావుకార్లకే తగు, ఇళ్లచుట్టూ తాడెత్తు గోడ్లెట్టుకుంటారు సర్వేరాళ్లన్నీ మీపరమే గందా, దాల్లో కూచుని యేంజేస్తారో యెవరికి దెలుస్తుంది? పైగా మాబోటోళ్లమీద పడేడవడ మెందుకంట?" అన్నాడు సూరయ్య అగ్గిపుల్ల గీసేసినట్టుగా "అది కాదొరే! అసలు తప్పుజేసిందెవరో నడివీథిలో పెట్టి గూబలు నిక్కడియ్యాలి! ఆనాడు తెలుస్తుం దీళ్లమజాకా!" అన్నాడు వీరాసామి, మీసం మెలేస్తున్న ధోరణిలో

"ఆఁ నూసి తప్పెవరిదో జెప్పడానికి యీళ్లకి కళ్లేడిసినాయంటలే!" అన్నాడు బాపనరావు, నిర్భయంగా యెవర్నీ లెక్కజెయ్యనట్టు

"తమాయించండి, తమాయించండిరా! అబ్బాయిలూ, కుర్రోల్లజేతికి కత్తిస్తే కుతికమీదికి దెచ్చుకుంటారు ఇంతేమరి, సావుకార్లని కాస్త నూసి మాట్టాడండిరా!" అని వెనకనించి మందలించాడు గోపయ్య

"ఆఁ సావుకార్లయితే డబ్బుంటుంది చాటున, మాటున "

"ఛీ—నోరుముయ్యండి!" వెంకయ్య అరిచేశాడు వీరాసామి మాటమధ్యలో వుండగానే

"సరేగానీ, యెంతసేపటికీ ఆమాటే అంటారేం మీరంతా? ఇంకేమీ సమాధానం చెప్పుకోలేరా? నోరుమూయించే విధం అదేనా?" అని వో విషపునవ్వు నవ్వి కవ్వించాడు సూరయ్య

షావుకారు దామోదరానికి ఒళ్లు పొంగిపోయినట్టయింది కోపంతో "నా చేతులోనే తుపాకి వుంటేనా, వెదవల్ని గుప్పెడు బూడిద చేసి పారేద్దును" అన్నాడు కచ్చగా, పళ్లు బిగించి, చేయెత్తి గుప్పెట చూపిస్తూ.

వీరాసామి వెంటనే అందుకుని అన్నాడు "మీ బావమరిది సబిన్స్పెక్టరేగా, వోటి అడిగి తెచ్చుకోకపోయారూ?" అని

"అంత పని జరిగితేగాని వీళ్లకి బుద్ధొచ్చేట్టు లేదే మావాఁ!" అన్నాడు రాంకిష్టమ్మ వెంకయ్యవేపుకి తిరిగి

"నే నిప్పుడే సైకిలేసుకెళ్లి వోలారీ యేసుకొస్తా" అంటూ ఉత్తరయ్యాం దలిపి బుజాన వేసుకున్నాడు షావుకారు దామోదరం

"ఏంటి, ముంజకాయలు కాదు గందా! అంటూ వికటంగా నవ్వేశాడు సూరయ్య

ముంజకాయకిమల్లేనే రాలగొట్టిస్తా వొకొక్కడితలే!" అంటూ లేచి నుంచున్నాడు దామోదరం

"బాబూ! ఏదో సర్దుకుపోరాదూ! ఆళ్ళతోపాటే మీరుకూడా 'సైఁ' అంటే 'సైఁ' అని నిలబడితే యిదేమన్నా తెమిలేదుస్తుందా యేవఁన్నా? అయినా మీ

(38-వ పేజీ చూడండి)

ఎలానూ శీతమ్మకూతురి పుట్టినదినం జరిగినట్లే, కామాక్షమ్మకూతురి పుట్టం దినంకూడా జరుగుతుంది కానీ తనలాగ శీతమ్మ నొచ్చుకొని అవమానం పొందినట్లు "ఛీ" లవదని కామాక్షమ్మకేం తెలుసు!!

* * * *

5

శీతమ్మను బాగా అవమాన పరుద్దామనీ,- నలుగురిమధ్యా ఆమె కూతురికన్నా తన కూతురే అందమయినదని 'ప్రూఫ్' చేద్దామనీ ఏనో కలలు కంది కామాక్షమ్మ కానీ కన్న కలలన్నీ కన్నీళ్లయి ఊరుకున్నాయి!

మాయదారి స్ఫోటకం! కామాక్షమ్మ కూతురి ఆకృతినే మార్చేసింది!!-పిల్ల పుట్టిన రోజునాడు కనీసం వాళ్లమట్టుకు వాళ్లయినా తిండి తినకుండా గడచిపోయింది!

-"శీతమ్మగారి కూతురి అందాన్ని మంచి తేజంతో ఎంతో అందంగా ఉండేదండీ! పాపం ఎలా అయిపోయిందో!" అని కొందరూ-

-"రంభా, ఊర్వసులు ఏమాత్రమూ అన్నట్లుండేదండీ! ఛీ! ఎలా అయిపోయిందో!" అని కొందరూ

"నిజానికి ఇంత అందమయిన పిల్లను నేనెక్కడా చూడలేదండీ! శీతమ్మ గారి కూతురు అందమయినదే అయినా, అడుసుకళుండడం చేత, మీపిల్లముందు తీసి కట్టుగానే ఉండేది ఇంతికీ ఇంత అందమయిన పిల్ల భూలోకంలో ఉండడం భగవంతుడికి కూడా కిట్టలేదు కాబోలు!" అని కొంచెం వేదాంతాన్ని ఉపయోగిస్తూ కొందరూ-రకరకాలుగా తమతమ సానుభూతుల్ని తెలియజేసేరు

-ఆ పరిస్థితిలో లోకులు తన కూతురే శీతమ్మ కూతురికన్నా అందంగా ఉండేదన్నప్పుడు తను ఎలా సంతోషించడం? భయంకర అగ్నిజ్వాల మధ్య ఆమె హృదయం కొట్టుకోడం మొదలుపెట్టింది!

కన్నీటితో శీతమ్మకూడా సానుభూతిని తెలియజేసింది శీతమ్మ కూతురి వేపు చూసింది శరీరంమీద ఎక్కడా ఖాళీ లేకుండా అరంగుళం లోతు గాతలు పడి ఉన్న తనకూతురువేపు చూచింది శీతమ్మ మీద పడి బావురుమని ఏడవడం తప్పా మరేమీ చేయలేకపోయింది కామాక్షమ్మ!

"పోనీ బ్రతికుంది మనకంతే చాలు!!" అని ఓదార్చింది శీతమ్మ

పాపం, తనకుంతురు నిజంగా ఎంతో అందంగా ఉన్నన్నాళ్లూ, ఊళ్ళోపిల్లలందరికన్నా అందంగా లేదేమో అని ప్రతీక్షణం బాధపడేది!! మరి ఇప్పుడు?? ఆమె జీవితాంతంవరకూ ఇక తీరనిబాధ అయింది

★

# "వారసులు ఎవరు?"

(20-వ పేజీ తరువాయి)

రంతా వొకటే గందాకుర్రోళ్లు మాటంటే యేంసాగుద్దిలెండి! లోకంతో పాటే వీళ్లూను" అంటూ గోపయ్య కొస్త పెద్ద తరహా చూపించి మాట్లాడాడు

"నువ్వూరుకో పెద్దయ్యా!" అంటూ కసురుకున్నాడు వీరాసామి

"ఒరి పోనీండిరా! ఆళ్లంతా బాగానే వుంటే మద్దె మన కెందుకురా యీ కేచులాటలు?" అన్నాడు గోపయ్య సాచేతగా

"మన కెందుకంటా వేవిఁటి? యీ షావుకార్లందరికీ యెంత కడుపుబ్బగా వుందనీ, నిన్న నీ వెంకయ్యగా రేమన్నాడో అడుగు! నడివీధిలో నించుని అంత ఆగడంగా మాట్లాడ్డ మెందుకంట? ఆ కమ్‌జాతివాళ్లైవళ్ళో తేలాల్సిందే! వీళ్ళమీద ఊళ్ళోనాలుగుమూలలా యాగీచేసిందెవరో! అసలు వీళ్ళ విషయం యెవళ్ళకాఁవాలంట? యెవళ్ళ పన్లమీద వాళ్లు పోతుంటే, పనిగట్టుకూచుని వీళ్ల యిళ్లల్లో యేం జరుగుతుందో అందరికి జెప్పడానికి యెవళ్ళకి తీరికేడిసిందంట? ఆ గోడల్లోపల యేం జరుగుతుందో" అంటూ సూరయ్య సాభిప్రాయంగా చూసి వూరుకున్నాడు

"అదుగో, ఆ తలబిరుసు మాటలే వొద్దన్నా" అంటూ వెంకయ్య లేచి నుంచున్నాడు

"ఆఁ తలబిరుసు మా కెందుకుంటుంది గానీ " అని వీరాసామి అంటూండగానే యెవరో వ్యక్తి అక్కడికి వచ్చి తొరగా రమ్మంటున్నారని వెంకయ్యకు కబురు చెప్పాడు

వెంకయ్యతోబాటే అక్కడి షావుకార్లందరూ వెళ్లిపోయారు, వీళ్ళూ ఇవతలకు సాగారి వొచ్చేస్తూ యిలా మాట్లాడుకుంటున్నారు—

"ఎట్టా వుందో వొరేయ్!"

"మూడు రోజుల్నించీ మంచినీళ్లుగూడా సరిగా తాగడం లేదట్రా!"

"జబ్బేవిఁటన్నారో?"

"ఏవోఁ డాక్టర్లకూడా అంతు చిక్కడం లేదట!"

"అవున్రా మరి - మాటలా? యెంతో పెద్ద సావుకారైతేమఁయిక్క పరువుకి పరువూ పోయె, డబ్బుకి డబ్బూ వొదిలె!"

"మెల్లిగా అంటా వేరా? కాస్తా, కూస్తా లక్ష రూపాయలు!!"

"మనవి పదితరాలు అలాగ్గా వెళ్లిపోతయ్ రా!"

"మొత్తానికి మోజస్సు, బాగా బుద్ధి జెప్పాడు సావుకారుకి"

"ఆఁ వాళ్లసలు పట్నంలో సదువుకుంటూనే అనుకున్నార్ట్రా తండ్రితో అన్నది కూడానట "నా యిష్టంవొచ్చిన వాణ్ణిసదువైం తరవాత పెళ్లి జేసుకుంటానని!"

"మరి, యింత గొప్ప సమందం వొస్తే వొదులుకుంటాడా సావుకారు?-"

"మాటలా, లక్ష రూపాయలు కట్నం యివ్వడానిక్కూడా వెనకాళ్ళేదు!"

"సరేగానీ, యిరువాగులవాళ్లూ కిక్కురుమనకుండా వూరుకోడం జూస్తే యిచిత్రంగా వుందొరేయ్!"

"యిటువంటి యవహారం యెక్కడన్నా జూశామా అని!"

"ఊరుకోక ఉరేట్టుగుంటారా మావాఁ? యవహార్లాల్లో దిగి కోర్టుకెక్కితే, పరువెల్ల పాటి దిబ్బలకాడ కూచోడమేనా మరేమన్నా వుందా?"

"ఇంతకీ, వాడిచేతి కెంతొచ్చిందో?"

"అది కావాలి వీడికి-"

"ఎంతే ముంది, వాళ్లేటన యాభైవేలు నగలతోనూ, నూరక్కపోయుంటుంది"

"వోరి, వాళ్ల తరమెల్లిపోతుంది లేరా!"

"వాళ్లేమన్నా తెలివితక్కవోళ్లా! ఇద్దరూ చదువుకున్నవాళ్లే ఏ లండనో పోయి పెద్ద సదువులు సదివొస్తారనుకుంటున్నారు"

"ఏమైనాగానీ, పెళ్ళయేదాకా కిక్కురుమనకుండా వుంది ఆడపిల్ల యెంత సాహసం జేసిందో చూశావా?"

"లేకపోతే యెవడి బాబుగోడి సొమ్మని లక్షరూపాయలు కట్నం విచ్చాడంట?"

"మన బోళ్లోళ్లకి పచ్చిపేడకడి కావాలన్నా వూరికే తీసుకోనివ్వడు సంపాయించేప్పుడు అట్టా సంపాయిస్తారు ఒక్కసారి తెపక తెపక కొట్టుకుపోతుందంతే!"

"అవునుగానొరేయి యీళ్లందరికీ మనమీద కసి యెందుకంట?"

"మన తూర్పుపువాళ్ళంతా యాకమై వాడిచేత యింత పనిజేయించారని-సెలవులకి వాడు యింటికి రావడమేవిఁటి, యీ సావుకారి కూతురు వాడితో ఉండయించడ మేమిటి, మద్ద మన తూర్పోళ

# పేకముక్కల రాజ్యం

(35-వ పేజీ తరువాయి)

రుడు చూశాడు. ఎక్కడో పొరపాటు జరిగిందని, దాన్ని సవరించాలని అనుకున్నాడు ప్రజలందరినీ సమావేశం చేసి ఇలా చెప్పాడు'

"శంఖాలు, వేణువులు, డప్పులు, సన్నాయిలు అన్నీ వాయించండి. ఇవ్వాళ ఉత్సవం చెయ్యాలి. ఎందుకంటే నేటిరాత్రే అరకురాణీగారి స్వయంవరం"

సరే, పదులు తొమ్మిదులు వేణువులు, సన్నాయిలు వాయించారు ఎనిమిదులు ఏళ్ళు శంఖాలు, బాకాలు ఊదారు మిగతా పోడిముక్కలు డోళ్ళు, రంథోళ్లు, డప్పులు వాయించారు.

ఈ సంగీత ధ్వనులతో, మంగళ వాద్యాలతో అశాంతి, ఆందోళన అన్నీ ఎగిరిపోయాయి. సంతోషం వెల్లివిరిసింది. ఎక్కడ చూసినా పాటలు, ఆటలు, నృత్యాలు, విందులు.

కాని అరకురాణీ మాత్రం తోటలో మల్లె పొదరింటిలో గులాబిపూలపాన్పుమీద కూర్చుని నిట్టూర్పులు విడుస్తోంది దూరంనుంచి వినవచ్చే ఉత్సవధ్వనులు ఆమె వినిపించుకోవడమే లేదు. కళ్ళు మూసుకుని తన ప్రియుణ్ణిగూర్చి కలలు కంటోంది కళ్ళు తెరవగానే ఎదురుగా రాజకుమారుడు కనిపించాడు. అతడు ఆమెకేసే రెప్పవాల్చకుండా చూస్తున్నాడు. ఆమె సిగ్గుపడి రెండుచేతులతోనూ ముఖం కప్పుకుని పారిపోయింది.

ఆ రాత్రి కోటద్వారాలవద్ద రంగురంగుల బట్టలతో ముస్తాబైన యువకులు, యువతులు కేరింతలు కొడుతూ సమావేశమయ్యారు. దర్బారులో దేదీప్యమానమైన దీపతోరణాలు, పూలతోరణాలు అలంకరించబడ్డాయి మెల్లిగా పరదాల వెనుకనుంచి అరకురాణీ వచ్చింది. ఆమెగౌరవార్థం అంతా లేచి నుంచున్నారు. మల్లెపూలదండ చేతులో విలాసంగా పట్టుకుని ఒయ్యారంగా వచ్చి రాజకుమారుడి ముందు తలవంచుకు నిలిచింది. సిగ్గువల్ల ఆమె చేతులెత్తి దండ వెయ్యలేకపోయింది. కాని రాజకుమారుడే తలవంచి దండ స్వీకరించాడు. వెంటనే యువతీ యువకులందరూ హర్షధ్వానాలు చేశారు. ఆరోజున వారు చేసిన కోలాహలశబ్దం దూరాన సముద్రంలో పోయే ఓడల్లోని జనులకు కూడా వినిపించింది.

రాజకుమారుణ్ణి, అతని వధువును ప్రజలు పల్లకిలో ఎక్కించి రాజ్యమంతటా ఊరేగించారు. సింహాసన మెక్కించి తమ రాజ్యానికి రాజూ, రాణీచేశారు.

కుమారుడి వివాహవార్తవిని దూరదేశంలో రోజులు లెక్కిస్తూ గడుపుతున్న రాజకుమారుని తల్లి పేకముక్కల ద్వీపానికి ఓడమీద బయల్దేరి వచ్చింది. కొడుకు బలవంతంమీద ఆమె అక్కడే ఉండిపోయింది.

ఆతరవాత రాజ్యంలో ప్రజలు నియమాలు, నిబంధనలు అన్నీ తోసివేసి తమ ఇచ్ఛానుసారంగా జీవించారు.

★

---

వాళ్లమీదబడి యాడవడ మేవిటి? ఉరిమి ఉరిమి మంగలంమీద బడ్డట్టు—"

"బాగా అన్నావ్ మావా! లేకపోతే యీవళ్లు లేరగా పడున్నారనీ, వీళ్ల నోటికొచ్చినట్టు కూస్తుంటే వినూరుకోడానికి?"

"అసలువాళ్లందరికీ వోహాజం బలిసిందిలే పూరంతా మన బుజాలమీదెట్టుకున్నాం గదా అని"

"అట్లాగే, అనుకుంటారు, అనుకుంటారు యెవడో పుట్టుకొస్తాడు గెద్దలా తన్నుకుబోడానికి"

"అటువంటిపల్లే మనబోటోళ్లు చేస్తే పూరూ వాడా యాకంచేసేవోళ్లు యీ గెడ్డమీద గుక్కెడు మంచినీళ్లైనా పుట్టనిచ్చేవోళ్లు గాదు"

"నీకు తెలవదులే బావాయ్! డబ్బునోళ్ళకి తెలివితేటలు యెర్రి తలలేస్తూవుంటయ్‌లే!"

"మన కెందుకొచ్చిం దూరుకోండిరా! నిజం నిలకడమీదే తెలుద్దిగాగీ"

"నిజంగాక మనవంతా అబద్దాలు కూస్తున్నామంటావా పెద్దయ్యా! వో చెంప దేశమంతా పాకిపోతుంటే, మధ్య మనం నోళ్లు నొక్కుకోడం యెందుకంట? ఒక్కపూళ్లో ఆ దిక్కున జరిగిన సంగతి యీ దిక్కున చెప్పకోరూ?"

"ఇంకా యీ ముతావోళ్లకి దడవాలంటాడు పెద్దయ్య, యీవడు దడుత్తాడు! యీసారిగినా ఆళ్లన్న మాటలన్నిటికీ తలూగించి ఊరుకున్నావో, తూరుపేపోళ్లని పాముతలకాయ చితగబొడిచినట్టు పొడుత్తారనుకో!"

"మనవెందు కూరుకుంటాంరా పిచ్చోడా, యీసారి యెంకయ్య మనీధిలో కొచ్చి పేలాడా, మళ్లీ వెళ్లి సావుకారుతో జెప్పకోవాల్సిందే! ఏహేఁ"

అందరూ తలొకదార్న యిళ్లకు జారుకున్నారు—

(ఇంకావుంది)

## సీరియల్:

పెద్దకథ...

# వారసులెవరు?

### శ్రీ ఘట్టి కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

## 3

వెంకయ్య వొచ్చేప్పటికే షావుకారు మహాదేవయ్యగారు మంచంమీద యిటూ, అటూ పొర్లుతూ మూలుగుతున్నాడు

అప్పుడే డాక్టరు వచ్చి చూసి వెళ్లాడు, గాజుగ్లాసులో కలిపిన మందు అలాగే చేత్తో పుచ్చుకుని మహాలక్ష్మమ్మగారు మంచం పక్కగా నిల్చునివుంది

వెంకయ్య వొచ్చి రావడంతోనే "బావా" అని బిగ్గరగా పిల్చాడు, మహాదేవయ్యగారు కళ్లు విప్పి అతడివంక చూశాడు

"యీ మందుకాస్తా గొంతులో పోసుకో!" అన్నాడు

"సరే పొయ్యి!" అన్నాడు నిస్పృహగా

వెంకయ్య మందు తాగించాడు గ్లాసు అందుకుని కిందబెట్టి విసనకఱ్ఱ తీసుకుని మెల్లిగా విసురుతోంది మహాలక్ష్మమ్మగారు

కొంతసేపటివరకూ యేవో కబుర్లు చెపుతూ అక్కడే కూర్చుని, "ఫరవాలేదులే, పడుకో బావా! నేను యిప్పుడే అన్నం తిని వొస్తాను" అంటూ ధైర్యంచెప్పి యింటికి వెళ్లిపోయాడు వెంకయ్య

ఆ యింట్లో యెంతమంది నౌకర్లూ, చాకర్లూ వున్నా యెవ్వరూ దగ్గరకు రాసాహసించరు అదీగాక మొన్న జరిగిన కూతురు పెళ్లికే బంధువులంతా వొచ్చి వెళ్లారు ఇంతలోనే యెవర్నీ రమ్మని ఉత్తరం కూడా రాయలేదు అసలు రాయడానికి యెలా మొహం చెల్లుతుంది కనకా!

అందుకనే వారి ఆచూకీ తీసుకోడానికి యెలాటి ప్రయత్నమూ చెయ్యకుండానే దిగులుతో దించుకుపోయాడు మహాదేవయ్యగారు మరెవ్వరూ కూడా అందుకు సిద్ధం కాకూడదని గట్టిగా ఆదేశించారు ఆయన మనసులో యేదో చెప్పలవి కాని వ్యథ—

కొడుకు ఎటోపోతూవుంటాడు ఇంక ఆయనకు తగిన సపర్యలన్నీ చేయడానికి మహాలక్ష్మమ్మగారు వొక్కతే

కొంతసేపు అలా విసరగా మహాదేవయ్యగారికి నిద్రమత్తు వచ్చింది అప్పటికే రాత్రి ఝాము న్నర పొద్దుపోవడంవల్ల తను కూడా నాలుగు మెతుకులు యెంగిలిపడదామని విసనకఱ్ఱ తలాపిదిక్కున బెట్టి మెల్లిగా కదిలి వెళ్లింది మహాలక్ష్మమ్మగారు

ఆవిడ వెళ్లిన కొద్దిక్షణాలకే మహాదేవయ్యగారికి వోకురావడం, అందులో ఆయన బెంబేలుపడి మంచంమీదనుంచి క్రిందికి దొర్లిపోయి, మందూ, పాలూ యిచ్చి అక్కడే వుంచిపోయిన గాజుగ్లాసుమీద పడిపోవడం అవి ముక్కలయి మహాదేవయ్యగారి డొక్కలో దిగిపోవడం, ఒక్కక్షణంలో జరిగిపోయినయ్

గదంతా నెత్తురు కాలవలు గడుతోంది ఆ రక్తపు మడుగులోనే కాళ్లాచేతులా తన్నుకుంటూ, పిలవడానికి గొంతు పెగలకపేటగాని బాణాహతికి గురయిన దుప్పిలాగ అలాగే పడివున్నాడు

అన్నం తింటూ తింటూనే, లేచారేమో చూసి రమ్మని వంటమనిషిని పంపింది మహాలక్ష్మమ్మగారు అది గిరుక్కున తిరిగి వచ్చి చెప్పినమాటలతో ఆపళాన లేచివచ్చిందావిడ

ఆ యిల్లాలు యెన్నడైనా యింత రక్తం చూసి యెరుగునా? యెవ్వరో తెచ్చి వండి వడ్డిస్తే మాంసం రుచిగా భుజించడమే తప్ప!—

ఆవిడగారికి కళ్లు గిర్రున తిరిగిపోయినై దరవాజా పట్టుకుంది తలుపు ఊతగా చేసుకున్నది, కాని మూర్ఛరావడంతో మెల్లగా జారి క్రింద పడిపోయింది ఇదే కాదు, గుండె చెదిరిపోయే యేసంఘటన చూసినా, కబురు విన్నా ఆమెకు ఇదే వరస

అప్పుడే గడపలో అడుగు పెట్టిన వెంకయ్య ఇదంతా చూసి నిర్ఘాంతపోయాడు తూర్పు వాడెవడో మహాదేవయ్యగారిని ఖూనీచేసి వుంటాడని వెంటనే వొక వూహ ఆయన మెదడులో మెలుపులా మెరిసింది తక్షణం షావుకారు దామోదరానికి కబురంపాడు, సైకిలిచ్చి స్టేషనుకు ఉరికించాడు తను గదిలో అడుగు పెట్టాడు

అప్పటికి మహాదేవయ్యగారు బ్రతికే వున్నారు, సున్నం చల్లితే రక్తం కక్కుకుని గిలగిలా తన్నుకుంటున్న జలగలా పడివున్నాడు.

"అయ్యొ బావా!" అని పెద్దగా అరిచాడు అందరూ పోగయారు కాని యెవ్వరూ దగ్గిరికివెళ్ళ సాహసించలేదు చివరకు వెంకయ్యే ధైర్యంచేసి దగ్గరకు వెళ్లి వొంగి దీపంపెట్టి చూశాడు పగిలిన గాజుముక్కలు పక్కనే చిందరవందరగా పడివున్నయ్ అసలు సంగతి యెవ్వరికీ అర్థంకాలేదు—

డాక్టరువచ్చి తనకు చేతనైన ప్రాథమిక చికిత్స చేశాడు, హాస్పిటల్‌కు తీసుకు వెళ్లమని సలహా యిచ్చాడు

"బండీ కట్టండ"ని వెంకయ్య కమతగాళ్లకి హుకుమిచ్చాడు


## బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)

### తెల్ల వెండ్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా సువాసనగల మహామోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వే[దపద్ధతిలో] తయారై 60 సం॥ వయస్సువరక వెంట్రుకలను నల్లగావుంచును ఇదిగాక మె[దడు]కు చలవనిచ్చును ఉన్మాదము తలనొప్పి వగైరా జబ్బులరానీయదు జ్ఞాపకశక్తి"ని కం[టి] చూపును వృద్ధిచేయును కొద్దిగా నెరిసివుంటే ఒక సీసా రూ 2-8-0 3 సీసాలు రూ 6-8 సగము నెరిసివుంటే ఒకసీసా రూ 3 8- 3 సీసాలు రూ 9/- పూర్తిగ నెరసివుంటే ఒ[క] సీసా రూ 5/- 3 సీసాలు రూ 12/- ఇది ప[ని] చేయదని నిరూపించిన రూ 500/-

INDRA LABORATORIES
No 795/3 P O Begusar ai(Monghyr

షావుకారు దామోదరం ఇంతలోనే వొక పోలీసువాన్‌తో రివ్వున వచ్చి వాలాడు -

"ఇది ఖూనీయేనా?" అని దర్యాప్తు చేశారు, ముందుగా కట్టుకట్టిన డాక్టరువద్ద వాఙ్మూలం తీసుకున్నారు -

ఇదేదో తూర్పువాళ్లు చేసివుంటారని వెంకయ్య గట్టిగా అరిచాడు కసికొద్దీ పేరు పెట్టి తిట్టాడు

"వీళ్లపొగరు అణిచేస్తా"నని మీసం మెలేశాడు దామోదరం అనుమానంవున్న వాళ్ల పేర్లు కొన్ని యేకరువు పెట్టాడు వెంకయ్య

"సరే - వాన్ అటు పట్టించ"మన్నాడు సబ్ ఇన్‌స్పెక్టర్.

ఈ మాటలన్నీ వింటూన్న మహాదేవయ్యగారు వాళ్లకు "వెళ్లవద్దు" అన్నట్టు చెయి వూపాడు

చాలాభాగం రక్తం కారిపోయినందున అతి నీరసంగా పడివున్నాడు నోట మాట రావడంలేదు

మరోసారి చెయి వూపి శోష వచ్చినట్లు తల వాల్చేశాడు

అదేమిటో అర్థంకాక అందరూ నిర్ఘాంతపోయి చూస్తున్నారు అప్పుడే మూర్ఛనించి తేరుకున్న మహాలక్ష్మమ్మగారు వీళ్లందర్నీ చూసి కెవ్వున కేక వేసింది "ఫరవా లేదులే అక్కా!" అని ఓదార్చాడు వెంకయ్య—

మహాదేవయ్యగారిని యెలాగో బండీ యెక్కించారు అయిదు మైళ్ల దూరంలో వున్న హాస్పిటల్‌కు పయనమైనారు పోలీసులారీ కూడా వెళ్లింది—

హాస్పిటల్‌లో డాక్టరు కట్టుకట్టిం తరువాత కొంచెం స్తిమితంగా పడుకున్నట్టున్నారు మహాదేవయ్యగారు ఆయనకు వినిపించకుండా యువతలకు తీసుకువచ్చి ఇలా చెప్పాడు డాక్టరు

"సీసంపెంకులు దిగిపోవడంవల్ల కడుపులో అతి ముఖ్యమైన కొన్ని పేగులు తెగిపోయినయ్ ఇంకా కొన్ని పెంకులు సన్నని నలుసులు లాంటివి లోపల ఊపిరితిత్తుల్లో మిగిలిపోయినట్టు అనుమానంవున్నది ఆపరేషన్ చెయ్యాల్సిన అవసరం కూడా వుంది కాని, అది ప్రాణాలతో చెలగాటలాడడంవంటిది అన్నీ నిశ్చయించుకుని అందుకు సంసిద్ధమయితే ఆపరేషన్ చెయ్యడానికి తనకేమీ అభ్యంతరం ఉండబోదు.

ఇలాటి అవస్థలోనే అట్టే పెడితే క్షుణ్ణ మొక గండంగా 36గంటలకంటే యెక్కువ కాలం జీవించే అవకాశంలేదు అందుకని ఆయనవద్ద వాఙ్మూలం తీసుకోవడం ఉచితం" అని—

ఏదైనా కేసు బనాయించడానికి వీలుంటుందేమో అని పొంచిచూస్తున్న సబ్ ఇన్‌స్పెక్టరికి దీంతో నిరాశ కలిగింది "ఇది ఖూనీ కాదు ప్రమాదంవల్ల జరిగినదే," అని స్పష్టంగా చెప్పి వేశాడు డాక్టరు

ఈ సంగతి తెలిసిం దగ్గిర్నుంచీ వాళ్ళ వూరినుంచి జనసందోహం సముద్రం కెరటాలుగా వచ్చిచేరుతోంది హాస్పిటల్ దగ్గిర

అందరిలోనూ గుసగుసలు ప్రారంభమయినయ్ పెద్ద కలకలం దానితోపాటు అంతకు మించిన కోలాహలం చెలరేగినై

ఆ రాత్రంతా ఆ వరసని జనం పోగౌతున్నా, ఊరిమీద వూరొచ్చి పడినంతటి అల్లకల్లోలం జరుగుతున్నా మహాదేవయ్యగారు ఏదో లోకంలోంచి ఇదంతా ఆలకిస్తున్నట్టు కళ్లు పెట్టుకు చూస్తున్నారు అంతకుమించి ఆయన మరేమీ గ్రహించలేక పోతున్నాడు

వెంకయ్య, దామోదరం మొదలైన సహాయక వర్గమంతా కాళ్లు విరగదొక్కుకుంటున్నారు అదుర్దాగా యేవో సంప్రదింపులు జరుపుతున్నారు ఒక్కొక గంటె గడచినకొలదీ మహాలక్ష్మమ్మగారికి ఆందోళన అధికమౌతోంది "ఏం నాయనా డాక్టరుగారు ఏమంటున్నారు" అని మాటిమాటికీ వెంకయ్యను అడుగుతుంది

ఆమాటే కొడుకునూ అడుగుతుంది, అక్కడకు వచ్చిన అందర్నీ అడుగుతుంది ఎవ్వరూ ఆమెకు సరియైన సమాధానం చెప్పడంలేదు

ఇంతలో వెంకయ్య వచ్చి మహాదేవయ్యగారి కొడుకును సెయిపుచ్చుకు లాక్కుపోయాడు మరి కొందరు షావుకార్లు కలిసి కుడివైపునున్న గానుగచెట్టుకింద ఏవో మంతనాలు సాగిస్తున్నారు

అతగాడిని వెంకయ్య తొందర చేస్తున్నాడు, దామోదరంకూడా వెంకయ్యకే వంతపలుకుతున్నాడు మిగతా వాళ్లందరూ వడగళ్లు కురిపించడంతో అతను ఏమీ ఆలోచించుకోలేని స్థితిలో గజిబిజి అయిపోతున్నాడు

గదిలోనించి మహాలక్ష్మమ్మగారు కళవళంగా కేకేసింది "అమ్మ పిలుస్తోంది" అంటూ లేచాడతను వెంకయ్య, దామోదరం యిద్దరూ అతణ్ణే అనుసరించారు

"ఫరవాలేదు లేవమ్మా! దాహం అన్నప్పుడు కాసిని గ్లూకోస్ నీళ్లు గొంతులో పోస్తూవుండు" అని ధైర్యంచెప్పి వాకిట్లోకి వచ్చేశాడు వెంకయ్య దామోదరంతో కలిసి మళ్ళీ చర్చ సాగిస్తున్నారు

ఝల్లున తెల్లవారింది పొద్దు కరకరా పైకి వస్తోంది ఫరవాలేదనుకుని యెవరిపనుల మీద వారు పోగా, మిగిలినవాళ్లందరూ హాస్పిటల్ గేటువద్ద గుమిగూడివున్నారు. తోచినరీతిగా తల కొక విధంగా మాట్లాడుకుంటున్నారు

ఇంతలో యెర్ర తలపాగాతో యెర్ర రంగు సైకిలెక్కి రివ్వున వచ్చి వాలాడు "మెసింజర్" అందరూ ఆదుర్దాగా అతని వైపే చూశారు "మహాదేవయ్యగారికి టెలిగ్రాం" అన్నాడతను

వెంకయ్య అతణ్ణి వెంటబెట్టుకుని మహాదేవయ్యగారున్న గదిలోకి తీసుకువెళ్లాడు పట్టు బలవంతాన పిచ్చిగీతలుగా పొడిక్షరాలతోనే ఆయనచేత సంతకం చేయించాడు దామోదరం టెలిగ్రాం చదివి వినిపించాడు "మేమిక్కడ క్షేమంగా నే వున్నాము మీ క్షేమం తెలుపండి కమల" అని వున్నది మద్రాసులోని వాళ్లఅడ్రస్ వ్రాయబడివుంది మహాదేవయ్యగారు విని ఊరుకున్నాడు, ఏమీ సమాధానం చెప్పలేదు

"మద్రాసులో వున్న వాళ్లని ఏమీ చెయ్యలేక చేతులు ముడుచు కూర్చున్నాడు! ఎవణ్ణి పంపినా జుట్టుపట్టుకు లాక్కొచ్చే పని!" అంటూ తేలిగ్గా నవ్వి ఊరుకున్నాడు దామోదరం

క్షణం ఊరుకుని మహాలక్ష్మమ్మగారు ఇలా అన్నది - "నాన్న యిట్టా వున్నారని


**Grand concession**

**ANY SHAPE SAME PRICE**

**Each Guaranteed 5 Years**



5 Jewels Fitted

PRICE **Rs. 26/-** EACH

5 J Sup Chrome 28/- Rolled gold 35/

15 Jewels Chrome 35/- Rolled gold 45/

13" Size round 17/ Centre second 20/-

Pocket Watch 12/- Superior 14/

**MODEL PEN SUPPLIERS**

POST BOX NO. 6772, CALCUTTA-7

టెలిగ్రాం యివ్వండి నాయనా! ఒక్కసారి కళ్లజూసి పోతుందేమో! ”

“ఛీ - ఆ కిరస్తానీదానికి టెలిగ్రాం యివ్వమంటావ్! ఇంతవరకూ తెచ్చింది చాలక మళ్ళీ కొంపజేర్చ మంటావ్ ఈ వెంకయ్య గొంతులో ప్రాణంవుండగానే” అంటూ మాటమధ్యలో వుండగానే కసిరి కొట్టాడు వెంకయ్య

“ఏమో నాయనా, కన్నకడుపు అట్టా అనిపిస్తుంది! ఈయన జూడబోతే యీవజాన పడివున్నారు, భగవంతుడు నన్నేంజేస్తాడో ” అంటూ పైట చెంగుతో మొహం కప్పెట్టుకుని కుమిలిపోయింది ఆ యిల్లాలు

కమల పేరు వినేటప్పటికి కోటేశ్వరరావుకు ధైర్యం వచ్చింది మొదణ్ణించి అతగాడిది అదోక తరహా అక్కా, తనూ కలిసి చదువుకోవడంవల్ల, మరెవరూ లేనంగువల్ల ఆమెతో సంప్రదించనిదే ఏ పనీ చెయ్యడు అతడి జీవితంలో యింతవరకూ అక్కను విడిచి వుండలేదు ఆమె లేనిదే యీ ప్రపంచంలో దమ్మిడీకి కొరగానని అతడి భావన పెళ్లి అనడంతోనే అక్కయ్య ఇలా వెళ్లిపోయిందని తెలిసిననాడు చాటుగా వెళ్లి గుండె చెరువయేలా యేడ్చాడు ఇప్పటికీ అలా యేడుస్తూనే వున్నాడు

అక్కయ్య క్రిష్టియన్ యువకుని వివాహమాడిందని, అతనికి యెలాటి దిగులూ లేదు ఆమె తన ఆచోకీ తెలియకుండా వెళ్లిపోయిందనే అతని ఏడుపంతాను

మద్రాసులో వున్నట్టు అక్కయ్య అడ్రసు తెలియగానే యింత క్లిష్టపరిస్థితిలో వున్నా సంతోషంతో అతని ఒళ్లు పొంగిపోయినట్టయింది ఇంతవరకూ అతనిలో లేని ఉత్సాహము, ధైర్యము పాలపొంగులా వచ్చేసినయ్ “అక్కయ్యకు నేను టెలిగ్రాం యిస్తానమ్మా!” అంటూ కోటేశ్వరావు సైకిలెక్కి రెప్పపాటుకాలంలో బాణంలా దూసుకున్నాడు

అందరూ కళ్ళప్పగించి చూస్తూ వుండిపోయారు

అకాలంలో అకారణంగా అతనిలో పుట్టుకొచ్చిన ఉత్సాహాతిరేకానికి విస్తుపోయారు వెంకయ్య, దామోదరం యిద్దరూను అతగాడిని చేతికింద వేసుకుని కావల్సిన వ్యవహారమంతా నల్లేరుమీద బండిలా నడుపుకుపోదా మనుకున్నారు ఇటు మహాలక్ష్మమ్మగారు కూతురికి టెలిగ్రాం యివ్వమనడమూ, అతడూ పరుగెత్తడమూ-ఇవన్నీ చూశాక వాళ్ళఒళ్ళు కంపరమెత్తుకొస్తోంది, వ్యవహారమ్మంతా చెయిదాటిపోయే ధోరణి కనిపిస్తోంది

అటువైపున తూర్పువాళ్ళంతా కలిసి గుసగుసలు ప్రారంభించారు

“ఇదంతా పసిగట్టేస్తారా యేమిటన్నట్టు దామోదరాన్ని పలకరించాడు వెంకయ్య

“అసలు వీళ్ళ నందర్నీ యీపాటికి నోళ్ళు మూయించేవాణ్ణి ఈ డాక్టరొకడు అడ్డం వచ్చాడుగానీ ” అంటూ కోరలుతీసిన తాచులా బుసలు విడుస్తున్నాడు దామోదరం

కబురంపిన కరణంగారు, రాజయ్యగారు ఇద్దరూ వచ్చేసరికి ప్రాణం కొంత కుదటబడినట్టయింది వెంకయ్యకు కాని, ఏ క్షణానికి యేం జరగబోతుందో అని గుండెల్లో పీచుపీచుమంటూనే వున్నది

అందరూ సంప్రదించుకున్నారు గనుక చెట్టుకిందకు చేరుకున్నారు

మహాదేవయ్యగారిని చూసే ఉద్దేశ్యంతో మరికొందరు షావుకార్లు అక్కడకు చేరుకుంటున్నారు ఒకవంక పరిస్థితిఅంతా వాళ్ళకు వివరించుతూ, మరొకవంక, కాగల కార్యాన్నిగూర్చి దామోదరాన్ని హెచ్చరిస్తూ ఆసులో కదురులాగ ఇటూ, అటూ విధీ విరామం లేకుండా తిరుగాడుతున్నాడు వెంకయ్య

ఎవరు వచ్చివెళ్లినా యెవరే పనులుచేసుకుపోతున్నా ఏవీ గ్రహించలేని స్థితిలో పడి కొట్టుకుంటున్నాడు మహాదేవయ్యగారు

వెంకయ్య మనసుకు ఏం అనుమానం వేసిందో, కరణం రాజయ్యగార్లను వెంటనే యిళ్ళకు పంపించివేశాడు

డాక్టరు మరోసారి వచ్చి ‘ఆపరేషన్’ సంగతి ప్రస్తావించగానే మహాలక్ష్మమ్మగారు గావురుమన్నది

‘సైతస్కోప్’ ఆయన చెవులో యేదో రహస్యం వూదింది డాక్టరు తలపంకించి ఇంకోసారి హెచ్చరించి వెళ్లారు

మద్రాసుకు టెలిగ్రాం యిచ్చి సైకిలుమీద వేగంగా వచ్చి వాలాడు కోటేశ్వరరావు

వెంకయ్యా, దామోదరం ఇద్దరూ అతగాడినేవీ పలకరించనైనా లేదు అతడు సరాసరి మహాదేవయ్యగారి గదిలోకి లేచిపోయాడు “అక్కయ్య వస్తోందమ్మా?” అంటూ సంతోషంతో పొంగిపోతున్నట్టు కేకపెట్టాడు కాని, అది తాత్కాలికోద్రేకమే అయిపోయింది, వెంటనే యధాస్థితికి దిగజారిపోయాడు అతడిదో వింత మనస్తత్వం!

వెంకయ్య వెన్ను చరిచి దామోదరాన్ని తరిమాడొక్కడికో

పహరావాడిలా వేయికళ్లతో అంతా కనిపెడుతున్నాడు ఆలోచనలు ముప్పిరిగొన్నట్టు నిశ్చలంగా అడుగులు వేసుకుంటూ, వరండాలో అటూఇటూ పచార్లు కొడుతున్నాడు.

ఓ క్రమాలకి గది గుమ్మంలో నిల్చుని మహాలక్ష్మమ్మగారితో అన్నాడు వెంకయ్య “భోజనంవేళ దాటిపోతోంది ఇద్దరూ వెళ్లి కొళాయిదగ్గిర కాళ్లూచేతులూ కడుక్కురండి! ఇంటిదగ్గిర్నించే అన్నాలు వస్తాయి!” అని

“అన్నమూ దాన్నమూను - నా కేటూ పాలుపోవడం లేదు డాక్టరుగారు ఏమంటున్నారు?” అనడిగింది ఆవిడ, ఒక చేత్తో విసనకఱ్ఱ పట్టుకు విసురుతూ

“దానికేముంది? - పొద్దుకూకుమాటికే తేలిపోతుంది, లేకపోతే ఆపరేషన్ చేస్తారు, మరేం ఫరవాలేదులే, లేచి పదండి!” అని హెచ్చరించాడు, మహాదేవయ్యగారికి దగ్గరసా వెళ్లి ఆయనమొహంలోకి వొంగిచూశాడు వెంకయ్య—

“పొద్దునకంటె తేటగానేవుంది, నువ్వెందుకు అనవసరంగా దిగులడతావ్? అంటూ “బావా” అని పిల్చాడు

ఆయన మాట్లాడలేదు మామూలుగానే ఊపిరి పీల్చుకుంటున్నాడు, గుండెలు కొట్టుకుంటూనే ఉన్నయ్—

“బావకి కునుకట్టింది మీరిప్పుడే లేచి వెళ్లండి అదుగో అన్నంకూడా వస్తోంది!” అని తొందరచేశాడు వెంకయ్య

మహాలక్షుమ్మగారు మెల్లగా మంచందిగి చప్పుడుకాకుండా యివతలకు వచ్చేసింది. తాను వచ్చేదాకా కోటేశ్వరరావును అక్కడే వుండమన్నది “వాడెందుకు ఇద్దరూవెళ్లండి!” అన్నాడు వెంకయ్య “పోనీలే నేనిప్పుడే తిరిగొస్తాగా! లేకపోతే నువు వెళ్లి తినిరారా అబ్బాయీ!” అన్నది ఆవిడ

“నువ్వే వెళ్లు!” అన్నాడు కోటేశ్వరరావు


## నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది మేహము, నికాక్క, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 10 అ

పి సి వి & కంపెని ఆయుర్వేదసమాజం

దేపి-పెరి నెల్లూరు జిల్లా

"ఎవ్వరూ అక్కర్లేదు ఇక్కడ నేనున్నా దెందుకు మరి?" అన్నాడు వెంకయ్య ఆమాట సరిగా వినిపించుకోకుండానే ఆమె వెళ్ళిపోయింది అతణ్ణి కూడా వెళ్ళమని కసిరాడు వెంకయ్య కాని, అతగాడు వోపట్టాన కదిలి వెళ్ళలేదు

నాలుక చివర మునిపళ్ళతో కొరుక్కున్నాడు చేతులో చెయివేసి చరుచుకున్నాడు కొరకొరా కొరికేస్తున్నట్టు చూస్తూ బయటకు వచ్చేశాడు వెంకయ్య

మహాలక్ష్మమ్మగారు వచ్చిరావటంతోనే కోటేశ్వరరావు వెళ్ళిపోయాడు "నువుకూడా వెళ్లు!" అన్నదావిడ

"వెళ్ళకేంజేస్తాలే!" అని గొణుక్కుంటూ సరాసరి రోడ్డుమీదకు వచ్చేశాడు వెంకయ్య

చుట్ట వెలిగించి కల్లీకొట్టుదగ్గర పొగలు వదుల్తున్న వెంకయ్యకు దూరంగా దామోదరంవెంట వస్తున్న కరణం, రాజయ్యగార్లు కనుపించారు "ఎవళ్లొచ్చి యేం లాభం, అంతా చెయిదాటిపోయాక?" అని చుట్ట చివర కొరికి తుపుక్కన ఉమ్మేశాడు కాని మనసంతో చిరాకుతో చిటచిట్లాడిపోతోంది మెల్లిగా వాళ్లా దగ్గరసావొచ్చారు "ఏమైంది?" అన్నట్టు ప్రశ్నార్థకంగా చూశాడు దామోదరం "ఏమౌతుంది, వల్లకాడౌతుంది ఆముదనష్టపాగు అక్కడే చచ్చాగు ఎవడో చెప్పి పంపినట్టు ఇంకా నేనేం చేస్తాన? సరేగానీ, అసలు రాయడం పూర్తయిందా?" అనడిగాడు

"కాకేంలే, అదేదో మెల్లిగా చూసుకోవచ్చు మనమిక్కడే కూచుంటే తలో విధంగానూ అనుకుంటారు లోపలికే వెడదాం పదండి!" అన్నాడు రాజయ్యగారు

అందరూ అందుకు వొప్పుకున్నారు .

మధ్యాహ్నం గడిచిపోయింది పొద్దు వాటాగుతోంది మరోకసారి డాక్టరు వచ్చి తీవ్రంగా హెచ్చరించి వెళ్లాడు "సాయంత్రంలోగా మీరేదో వొక నిర్ణయించేసుకోవాలి లేకపోతే కేసు, విషమస్వరూపం దాలుస్తుంది" అని

"సరే-ఇక ఆపరేషన్ తప్పదు అందుకు ముందుగానే రాతకోతలు ఏవైనావుంటే చూసుకోవాలి" అని అందరూ నిర్ణయించారు

ఆ సంగతే మహాలక్ష్మగారితో చెప్పాడు వెంకయ్య కోటీశ్వరరావు కూడా అక్కడే వున్నాడు

మహాలక్ష్మమ్మగారు పెదవి విప్పి అటూ ఇటూ, ఏవీ చెప్పలేకపోతోంది లోపల్నించి కెరటాలుగా ముందుకు పడదోసుకు వస్తున్న దుఃఖాన్ని గొంతులో అణుచుకోలేక సతమతమైపోతోంది "ఎంతగతి పట్టించిరా భగవంతుడా?" అని లోలోన కుమిలిపోతోంది

ఇంతమంది యిన్ని విధాల ఆదుకోజూస్తున్నా "తన" అని చెప్పుకోదగినవాళ్లెవరూ లేనట్లు, అసహాయురాలివలె వాపోతున్న దావిడ

వెంకయ్య ఇలా చెప్పుకు పోతున్నాడు-

"ఇప్పుడు ఏమనుకుంటే యేమిలాభం? ఇంతవరకూ వొస్తుందని యెవరనుకున్నారు? మనం అనవసరంగా జాగు చేస్తే డాక్టరుగారు చెప్పినట్లు అదెట్లా మాగుతుందో మరి

"బావ ఇదివరకే కొంత రాయించి అట్టే పెట్టాడు అది రిజిస్టరు చేయిద్దామనుకుంటూవుండగానే యీ అవాంతరం వొచ్చింది

"రాతపని అంతా రాజయ్యగారే చేశారు ఇక చెయ్యవలిగితే ఆయనచేత సతకం చేయించడం, లేకపోతే వేలుముద్ర అన్నా వేయించి రిజిస్టర్ చేయించడం రిజిస్ట్రారు ఇప్పుడే వస్తాగు కబురు పంపించాము

"నీ పేరనున్న ఆస్తిమినహాయించి తక్కిన దానికంతకీ విల్లురాయించాడు బావ అరిగులో చాలాకాలంనించీ, ఆయనకీ, మాకూ వున్న లావాదేవీలు, పరిష్కారాలు అన్నీ రాయించాడు బావ అవి అంతగా నీకు తెలియకపోవచ్చు

"ఒకసారి వేలంలో కొట్టేయించుకున్న గరువు పొలం 40 యకరాలు కొన్ని కారణాలవల్ల నా పేర సగం, దామోదరం పేరున సగం పెట్టాడు దానికి బదులుగా మరోచోట, మేం వొదులుకున్నాం కూగా"—

ఇదే ధోరణిలో యింకా చెప్పుకుబోతున్నాడు వెంకయ్య ఆమె చెవులకు శూలాల్లా తగులుతున్నయ్ ఆ మాటలు "ఏవిటీ పాడుసోదంతాను" అని కసురుకున్నది

"మీ వాడు ఇంకా మైనరే కనక వాడితో అన్నివిషయాలూ సంప్రదించలేదేమో అసలాయన కెంగుకు బుద్ధి పుట్టిందో మరి" తన ధోరణి మానలేదు వెంకయ్య—

అందరూ మూగుతున్నారు ఎవరి మొహాల్లో చూడబోయినా అంతులేని ఆదుర్దా వ్యక్తమవుతోంది ఏం జరగబోతుందో, అని ఎవరికివాళ్లే కాళ్లు విరగదొక్కుకుంటున్నారు

మహాదేవయ్యగారి పరిస్థితిలో మార్పు లేదు వీళ్లమాటలన్నీ వింటున్నాడో లేదో

పొద్దుకూకోస్తోంది ఒకవంక డాక్టరు తొందరపెడుతున్నాడు

రిజిస్ట్రారువచ్చి బండీ దిగాడు ఇక విల్లుమీద మహాదేవయ్యగారి వ్రేలిముద్ర వేయించడం రిజిస్ట్రారు ఆమోదముద్ర పడడమూ తరువాయి

అయిదుగంటలకే బెజవాడలో ఎక్స్‌ప్రెస్, దిగి ఒక టాక్సీ, మాట్లాడుకుని వెంటనే వాయువేగంతో వచ్చి వాలారు, కమల, మోజస్సు, ఇద్దరూను

నైతికంగా తమ ప్రవర్తనను గురించిగానీ చట్టవిరుద్ధమైన చర్యనుగురించిగానీ, ఏ విధమైన ఆందోళనా, భీతీ వారి మొహాల్లో వ్యక్తం కావడంలేదు తమ ఎవరిమధ్యకు వస్తున్నారో కూడా విచారించకుండా సరాసరి గది గుమ్మంముందుకు రానిచ్చి కారుకు బ్రేకు వేయించాడు మోజస్

కారులోనించి దిగగానే అందరూ ఎవరికళ్ళను వాళ్లు నమ్మలేకపోయారు

"అక్కయ్యా?" అని అరుచుకుంటూ యెదురు వచ్చాడు కోటేశ్వరరావు "మన ఆస్తంతా విల్లు రాశారే!" అన్నాడు అతనికే తెలీకుండా

"నాన్న ఎలా వున్నాడు, అసలు జబ్బేమిటి?" అని అడుగుతూ కాళ్లు తడబడుతూ గదిలో అడుగుబెట్టింది కమల

(36-వ పేజీ చూడండి)


బిడ్డల అజీర్ణమా?

**GRIPE LIX** తృటిలో వారి కడుపునొప్పి, వాంతి, భేదులు, ఉబ్బరము, జ్వరము, దగ్గు, ఈడ్పులు మొదలగు వాని సెల్ల హరించి, వారికి హాయి, మీకు ఆనందము గూర్చును.



గ్రైపెలిక్స్

ఏమరకండి ఈదివ్యామృతము, బిడ్డల ఆరోగ్యము కాపాడుచు, బలవంతుల గావించుటలో శ్రేష్ఠమైనది

*Mfrs* Synthetic Medical Products
Madras 10 — Ongole
*Stockists* Standard Drug & Chemicals
131, Nainiappa Naik St , Madra

# వారసులు ఎవరు?

(15వ పేజీ తరువాయి)

ఆమె వెనకనే మోజస్సు కూడా వచ్చాడు కమలను చూసీ చూడ్డంతోనే "అమ్మాయీ!" అంటూ లేచివచ్చి కౌగిలించుకున్నది మహాలక్ష్మమ్మగారు

"నాన్నకు జబ్బేమిటమ్మా?" అంటూ వచ్చి మహాదేవయ్యగారి మంచంమీదనే కూచున్నది కమల

బయట తూర్పువాళ్ల సంఖ్య హెచ్చింది అందరూ గందరగోళంగా చెప్పుకోసాగారు

"ఛీ - అవతలికి పో!" అంటూ వాళ్లు తెలియని కోపంలో గర్జించాడు వెంకయ్య మహాదేవయ్యగారి బొటనవ్రేలికి కొట్టుక పట్టిస్తున్నాడు ప్రక్కనే విల్లుకాయితాలు రెండూ పట్టుకు నుంచున్నాడు దామోదరం

వెంకయ్యమాట అందరికీ వినబడింది కాని, కమలకు మోజస్సుకు వినబడినట్లు లేదు అతను కూడా వచ్చి కమలదగ్గిరే కూర్చున్నాడు

మహాదేవయ్యగారి మొహంలోకి చూస్తూ "నాన్నా" అని పిల్చింది కమల ఆయన పలక లేదు మళ్లా బిగ్గరగా అరిచింది, రెండుచేతులతో తలపట్టుకు కదిలిస్తూ మహాదేవయ్యగారు మాటాడలేదు, చలనం లేని ఆయన కళ్లు ఏదో సందేశాన్నిచ్చిన ట్లున్నయ్

ఏడుపుగొంతుతో ఏదో చెప్పబోతున్నది మహాలక్ష్మమ్మగారు నాన్న మొహంలోంచి తల పైకెత్తి చూసింది కమల వెంకయ్య, దామోదరం వ్రేలిముద్రలు వేయించే ప్రయత్నంలో మునిగి వున్నారు సాభిప్రాయంగా మోజస్సు వంక చూసి ఏదో సౌంజ్ఞ చేసినట్లున్నది కమల

దామోదరం చేతులో వున్న విల్లకాయితాలు లాక్కుని పరపరా చింపివేశాడు మోజస్సు

ఇదంతా చూస్తూవున్న జనం "వారసులు ఎవరు?" అని విచిత్రంగా ప్రశ్నించుకుంటున్నారు ★

(అయిపోయింది)

# బంధు ఆగమనం

(20-వ పేజీ తరువాయి)

పోతాడు వాకిట్లోనే నిలబడి శేషావతారాన్ని 'ఏంటీ గొడవ!' అనిఅడిగాడు]

శేషా వినండయ్యా, వినండి! ఈయన గారు 'ఏంటీ గొడవ' అని అడుగుతున్నారు! చావటానిక్కూడా సమయం దొరకని ఈ రోజుల్లో రాత్రి కొంచెం మేనువాల్చి కష్టాల్ని మరచిపోవాలని అనుకుంటున్న సమయంలో ఎవరో ఒకరు వచ్చి నిద్రాభంగం చేయటం పరిపాటయి పోయింది అలాగే ఇవ్వాళ్ల హరిగారి బంధువు వచ్చి పన్నెండు గంటలవేళ రిక్షావాడితో పోట్లాడుతూ మమ్మల్ని లేపాడు ఇలా మన నిద్రల్ని ఇకముందు పాడుచేయకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి వుంటుంది!

రంగయ్య ఏమండీ, మీరు ఒక ఉత్తరం ముక్క వ్రాసి రాకూడదూ?

సీతా వ్రాశానండీ! అందలేదు కాబోలు!

ఆదిశే ఏమి వ్రాశారో! ఈ రోజుల్లో ఉత్తరాలు సరిగా చేరుతున్నాయటండీ టెలిగ్రాంలు ఇవ్వలి!

సుబ్రమణ్యం టెలిగ్రాములు మాత్రం సరిగా అందుతున్నాయటండీ! ఏంటో ఏదీ కూడా మామూలురీతిగా నడవటం లేదు! అంతా స్తబ్ధుగా వున్నది

హరి శేషావతారం! ఏంటీ గొడవ? వచ్చిం దెవరు?

శేషా ఏమండోయ్, వినండి, వినండి! హరిగారు వచ్చిం దెవరని అడుగుతున్నారు! గుంటూరునుంచి వచ్చినవారెవరీ?

సీతా [ముందుకొచ్చి] ఏమిటండీ? [నిర్ఘాంతపోతాడు]

హరి [కొన్ని క్షణాలు తేరిపారజూచి] 'ఎవరు శేషావతారం ఈ మనిషి?' అని నెమ్మదిగా అడుగుతాడు]

సీతా అయ్యా క్షమించండి! ఇది ఏ వీధండీ? బెజవాడవారి వీధిలోని వీరమాచనేని హరిపురుషోత్తంగారు కావాలి, నాకు!

శేషా అయ్యా అంతా వినండి! వీరికి వీరమాచనేని హరిపురుషోత్తంగారు కావాలట! అయితే ఈయన పేరేంటో, ఈవీధి పేరేంటో చెప్పండి!

వాసు! బాబూ దయచేయండి - ఇది చెన్నపూసవారి సందు ఈయన పేరు వుదర వల్లి హరిపురుషోత్తంగారు! ఆ ప్రక్క వీధిలో ఇదేమాదిరి వాకబు చేయండి!

సీతా అయ్యో నా ఖర్మం నేనింత సేపూ ఇదే ననుకుంటున్నాను! ఒరేయ్! శీనూ నడువు!

## 6

[సీతారామయ్య, శీనూ అడుగులో అడుగేసుకుంటూ అడవికి వెళ్లే రాములవారిలాగా వెళ్తున్నారు ప్రక్క వీధిలో ఎక్కడో తెలుసుకోవాలని అనుకుని కూడా తెలుసుకోకుండా వెళ్తున్నారు]

శేషావతారం సోదర, సోదరీమణులారా! ఇక మీరు మీమీ ఇళ్లకు వెళ్లి హాయిగా నిద్రించండి

[ఒక్కొక్కరే వెళ్లిపోతున్నారు ఆడవాళ్ల గుసగుసలు ఎక్కువగా వున్నాయి హరి దర్వాజ తలుపు వేసుకున్నాడు అంతా వెళ్లిపోయారు]

రంగయ్యగారి భార్య ఈ బంధువులనే వాళ్లకు బుద్ధి లేదు! అర్ధరాత్రి వచ్చి చుట్టుపక్కలవాళ్లనుకూడా నిద్రపోనీయరు! ఒక్కొక్క ఇంట్లో నాలుగేసి కాపురాలుంటున్నాయి! ప్రతిరోజూ ఏదో ఒక ఇంటికి ఏదో ఒక పోర్షనులోవాళ్లకు బంధువులు రావలసిందే తను నిల్చోటానికి చోటు లేదు తిండీ - అంటే లేనేలేదు తిండి! ఏమి జీవితాలు - వెధవ జీవితాలు

రంగయ్య ఇక చాల్లే కాస్త నిద్ర పోనీయ్!

[అంతా చల్లబడింది ప్రక్కవీధిలో వుండి వుండి ఒక కుక్కమాత్రం మొరుగుతోంది రంగయ్యగారింటి గడియారం 2 గంటలు కొట్టింది] ★

ఉచిత ★ పరిశీలన ★

"అమృత ఫార్మశీ" మందులు

వేలాదిరోగులు వాడుటకుగల ముఖ్యకారణాలు

* స్వంత లేబరేటరీలో శాస్త్రీయముగా మందులుతయారై సత్వర గుణమిచ్చుట
* మందులన్నియు కేవలము వనమూలికల సారాంశమే అగుటవలన తినుటకు హితవుగా రుచికరముగానుండుట
* పేదసాదలకు అందుబాటులో నుండునట్లుగల స్వల్పధరలకే మందులందజేయుట.

అమృత ఫార్మశీ,

హెడ్డాఫీసు: చర్మరోగ చికిత్సాలయము బ్రాంచి:

మారుటేరు ★ రాజమండ్రి

పశ్చిమ గోదావరి జిల్లా గోదావరిస్టేషనుకు ఎదురుగా